# సీనూ ది గ్రేట్

## శ్రీమతి హైమ

ప్రాతఃకాలం తిలక్ కదల్చిన కలం...

"వేకటి నవ్విన
విప్పు వెలుతురా!
వాకిట వెలసిన
వేకువ తులసివా!" అంటుంటే...

మల్లెపందిరి క్రింద వాలు కుర్చీలో కూర్చుని, విచ్చిన మల్లెల్ని వాటిమీద మంచుముత్యాల నవ్వుల్ని చూస్తూ... ప్రాతఃకాలపు ప్రశాంతతలో యే ఆలోచనా లేకుండా.. మనసే ఒక విచ్చే మందారంలా, వేకువ తులసిని అభిషేకిస్తున్నాను. కళ్ళుమూసుకుని, మనసు వాకిలి తెరిస్తే, విరిసే తెమ్మెర చుంబనాలు. వసంతం నా ముంగిట, నా యింటి తోటలో నా వెన్నెలిలా, నన్నాలింగనం చేస్తోంది. బ్రతుకెంత హాయిగా ప్రశాంతంగా వుందో! సరిపోదూ ఈ జీవితానికీ హాయి!?

ప్రశాంతంగా సాగే నా జీవన నావకు 'చుక్కాని' నా హృదయ స్పందన. నా హృదయం... 'శ్రీ'...యింకా లేవలేదు.

మూడేళ్ళ బాబు 'కిరణ్' డిటో.

హాయిగా వాళ్ళనాన్న మెడచుట్టూ చేతులు వేసి, ఒకకాలు 'శ్రీ' నడుముమీదవేసి, ముఖాన్ని తండ్రి గుండెలకు చేర్చి నిద్రపోతాడు. కొడుకుని పొదివి పట్టుకుని నిద్రపోయే తండ్రి. భలే అసూయ అనిపిస్తుంది ఒక్క నిముషం.

లేరీ... ఈ వేకువ జామున, చుక్కల పందిరి వాలున ప్రభాత బిందువులే నా మనసు స్నానించకుంటే నాకారోజంతా యెంతో వెలితిగా అనిపిస్తుంది. జీవితం డైరీలో ఆ రోజు పేపరు ఖాళీగా, వెలితిగా వదిలేసి నట్లనిపిస్తుంది. అందుకే వేకువనే లేచి "మనసుకు ఊపిరి పోసుకుంటాను".

దూరంనుండి, దగ్గరౌతూ వస్తున్న చిరుమువ్వల సవ్వడే పద్యంలా.

'శ్రీనూ'... యింకా లేచినట్లు లేదు.

వాడులేస్తే ఈ నిశ్శబ్దాన్ని చెరిపివేయడూ!!

"అయ్యబాబోయ్... అమ్మగారూ, యింతేసి తెల్లారేసింది కదండీ, 'చెదప నా చెదవని', మొద్దునిద్దరట్టేసింది. లేగొట్ట లేదేటండీ బాబూ" అంటూ మొదలెడ్తాడు. అదేదో... అక్కడికి... నాదే తప్పయినట్లు అడుగుతాడు. ఆశ్చర్యంగా నోరు తెరుచుకుని, విశాలంగా నవ్వుతూ, అమాయకంగా చూస్తూ...

వాడి దృష్టిలో నేనొక 'అద్భుతమైన ఆశ్చర్యాన్ని'!

ఉదయం గౌనులో, కాళ్లకి మట్టెలు, పట్టాలుతో, పసుపు రాసిన పాదాలకు గోళ్ళరంగుతో, గౌనుపై ఒదిగిన మంగళసూత్రాంతో, ఒంటిగాజు, పొడవు గోళ్లకు రంగుతో, తోటలో తెలతెలవారు ఝామున కూర్చునే నేను 'శ్రీ' కే అర్థం కాలేదు. "నేనెక్కడా సూడ లేదండీ బాబూ... యిసుమంటోళ్ళని", అనేశాడు వచ్చిన రెండోరోజునే.

"ఎక్కడంటే...?!"

"ఎక్కడెక్కడ... తిరిగేవురా నువ్వు!" నవ్వుతూ అడిగాను.

'నాకు తెలుసు', వాడు పుట్టిన వూరు విడిచి యిప్పుడు... యిదేమొదటిసారి... యిలా బయటకు వచ్చి వుండటం.

"అలాగంటే మరి, అంతేననుకోండి..." యి..హి..హి అంటూ గుండును తడుముకుంటూ, హాయిగా అమాయకంగా, తన సహజ మార్కు నవ్వు నవ్వేశాడు.

"స్వచ్ఛత... ఈ ఉదయంలోనే కాదు, వాడి నవ్వులోనూ వుందని", నాకప్పుడనిపించింది.

దగ్గరౌతూ వచ్చిన చిరుమువ్వల సవ్వడివి... తక్కున బ్రేకువేసి గేటుముందు ఆపిన రిక్షా, వికృతమైన శబ్దానికి, ఉలిక్కిపడి కళ్ళు తెరిచాను. అటుచూస్తే... గుండాగి పోయింది.

స్వప్నాన్ని చెరిపేస్తూ... స్వప్నంలాంటి వాస్తవాన్ని మింగేస్తూ 'రాహువు' లా మా అత్తగారు!

గుండ్రాయిలా... రిక్షాలో... నిండుగా కూర్చుని.

"ఆ...ఆ... యేవిటా తొందరా? నిదానంగా ఆపలేవూ?" గద్దిస్తున్నారు రిక్షావాడిని, క్రూరంగా నావైపు చూస్తూ... ఉరుములు ఆకాశంలో కాదు, మా అత్తగారి గొంతునుండి పుడతాయనుకుంటూ!"

ఆ ఉరుముల శబ్దానికి, ఆవిడ సుపుత్రుడూ, నా సుపుత్రుడూ కూడా లేచి బయటకు వచ్చేసారు. "తొందరగా లోపలికి వెళ్లి గౌను మార్చుకో" నా 'శ్రీ' నాతో, మెల్లిమెల్లిగా గుసగుసలు.

నాకెందుకో అలా యిష్టముండదు. అదేదో నేను డ్రెస్‌లేకుండా వున్నట్లు! మందమైన బట్టతో, అందంగా, నడుముతో సహా వళ్ళంతా కవర్‌చేస్తూ... పాదాలవరకూ కుట్టించుకున్న 'నైట్‌గౌన్' అది.

కానీ... తను కళ్ళతోనే బ్రతిమాలుకున్నారు. 'ప్లీజ్' అన్నట్లుగా. 'తప్పుతుందా మరి?'

ఎందుకంటే...

"ఐ లవ్ హిమ్"

అయిష్టంగా లోపలికి నడిచాను.

"హవ్వ.. హవ్వ... యింకా పాచిగుమ్మాలు కూడా తుడుచుకోలేదన్న మాట!"

"ఆవిడైతే దొరసాని. నువ్వేం చేస్తున్నావురా??"

---

### కథ వెనుక కథ



**హైమ**

ఏమిటీ... మీ కథకు ప్రేరణా అంటే నేనేమి చెప్పనూ? తిలక్ కవితలు చదువుతుంటే అనాలా?? నన్నజాజుల స్నేహ పరిమళాలు పీల్చుతుంటే అనాలా?? ఇవ న్నీ ఏకమై ఒక అనుభూతిగా మారి నన్నీకథ వ్రాయడానికి ప్రేరేపించాయి అనేదిమాత్రం నిజం. అయితే నా కథతో పాటు నన్నూ మీ ముందు నిలుపుకోవడంకంటే నాకు.. నా కథనుమాత్రం మీ ముందుంచి దాని వెనుకగా నన్ను దాచుకోవడం నాకిష్టం. అందుకే.. ఇదుగో ఇప్పుడు మీ ముందు 'నా'... (మీరూ ఇష్టపడితే 'మీ')
"సీనూ ది గ్రేట్"
థేంక్యూ

అడ్రసు:
హైమ
ఎం.ఐ.జి–2, బ్లాక్‌నెం.35
ఫ్లాట్ నెం.16,
బిహైండ్ అంబేద్కర్ నగర్,
బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్.

"సంపేలు లోపలెడుతున్నాను కదండీ బాబూ మరి", సాగదీస్తూ చెప్పే సీను గొంతు.

"ఇప్పటివరకూ, మొద్దునిద్దరోయి, యిప్పుడు లేచి, ఎప్పుడు తుడుద్దామనిరా?" "లేచినప్పుడు, లేపు కోవటం తెలియదూ?" అది నస్సు.

బంధించిన తలుపులను పీల్చుకొని వస్తున్నాయి మాటల బాణాలు.

"ఇలాగేనా సంసారాలు చేసుకోవటం? అసలు యిల్లాలంటే యెలావుండాలి? మహాలక్ష్మిలా కళకళలాడుతూ.." మాటలు మధ్యలోనే ఆపేసి, రుసరుసలాడుతూ, నేనిచ్చిన కాఫీ అందుకున్నారు.

మా కాలంలో ఎంతెంత పనులు చేసేవాళ్లం. తెల్లవారు జామున లేచి పనులు మొదలు పెడితే, తెల్లగా తెల్లవారే సరికి పనులన్నీ ముగించేసుకుని పొయ్యిమీదకు 'యెసరు' యెక్కించేసే వాళ్లం.

"ఒరే... సీను వచ్చినాడ... ఎక్కడ వచ్చినావురా? ఇలా వచ్చి ఈ గ్లాసు తీసుకువెళ్లి కడిగిపెట్టు."


"వంటింట్లో బతికే వున్నానండి.

"ఆ తరవాతంతా యేం చేత్తారండీ" గ్లాసందుకుంటూ... వెధవ డొల్లూ వాడూనూ.

"శ్రీను... యిలావచ్చి ఈ కాఫీ మీ అయ్యగారికి తీసుకువెళ్లు."

'లేకుంటే...ఆవిడ, వాడికి సహస్ర తిల్లార్చన చేసేస్తారు.'

"అయ్ వత్తన్నానండి", కదలకుండా అక్కడనుండే



అరిచాడు. వెధవకి అస్సలు భయంలేదు.

"పిలుస్తుంటే... కదలకుండా యేంటా అరుపులు? భయం పెట్టుకోవటం చేతనవాలి. అయినా ఎవరిని ఎక్కడుంచాలో అక్కడ వుంచాలి గానీ..."

ఇప్పుడు నా వాదన. అక్కడ మా మామగారి వ్వాలి, ఈ భరించటం. ఇప్పుడు నేను దొరికాను.

"వచ్చిన కాడనుంచి ఒకటే అంపేత్తన్నారూ, అట్టేత్తన్నారూ... హాంఫేస్తు పూరుకోండి బాబూ... లేకపోతే, గొంతారిపోద్దండి బాబూ, మళ్లీ మీరే అవ త్తునతారు మరి. కాసేపి మంచినీళ్ళయిన తాగేటండీ..."

"శ్రీనూ"... నా 'శ్రీ' గర్జింపు.

"అయ్... అమ్మగారూ పిలుతున్నారండి. వ త్తన్నానండి."

'శ్రీనూ.. "అలా మాట్లాడవచ్చా?"

"వచ్చింకాడనుండి మిమ్మల్నొకటే సాధించేత్తుంటే, యినలేకండీ మరి"

"తప్పు... అలా యెదురు చెప్పరాదురు. పెద్దవాళ్ళు అలానే వుంటారు. మనం పట్టించుకోరాదురు. తెలుసా? అయినా, ఆవిడ మీ అయ్యగారికి 'తల్లి' అని మర్చిపోకు."

వాడిని సముదాయిస్తాననుకున్నాను. 'రివర్స్' అయ్యేసరికి

చిన్న మొహం వేసుకుని నిలబడ్డాడు.

"ఛీ శ్రీను... పెద్దవాళ్లను గౌరవించాలి కదా మరి? వెళ్ళి 'కింగ్'కి స్నానం చేయించు" నవ్వుతూ భుజం తట్టాను. వాలు వాడికా మాత్రం ఆప్యాయత.

వాడికయితే, నచ్చచెప్ప గలిగాను. కానీ... మా అత్తగారికి ఎలా చెప్పగలను? ఆవిడమాత్రం తన 'వాగ్బాణాలను,' నామీద వదులుతూనే వున్నారు.

"ఎలా రక్షించుకోవాలి? నన్ను నేను."

అదీ... 'శ్రీ'ని బాధించకుండా!

"అయ్యయ్యో... మామ్మగారూ. అలా పడిపోయేరేంటండోయ్. అమ్మగారూ తొందరండి. పడిపోయారండి..."

పరిగెత్తుకుంటూ వెళ్లాం. బాత్‌రూం దగ్గర కాలు జారినట్లుంది. కాలు మెలిపడింది.

'ఆ అయ్... నేను కింగ్ బాబూ గారికి తానం చేయిత్తావుంటె, గుమ్మం కాడనుండి తొంగిసూడ బోయిండ్రి, జారండి..." వెనకనుండి నవ్వునాపుకుంటూ వాడి వివరణ.

శ్రీ, నేనూ జాగ్రత్తగా నడిపించుకుంటూ వచ్చి, మంచంపై పడుకోబెట్టాం.

అప్పుడు కూడా ఆవిడ నోటికి మాత్రం 'రెస్ట్' యివ్వ లేదు.

'బాత్‌రూమ్'దగ్గర, యిసుకవేసి తోమాలని, 'పని పిల్లను' పనిచేయించుకోవటానికి కానీ, మేపటానికి కాదంటూ... ఆపలేదు. ఆవిడ్ని మార్చటం బ్రహ్మతరం కూడా కాదు.

"అవునండీ... మామ్మగారూ, నేనూ... 'సేనిదివని' కానండీ, ఏడుకొండలోడు లేడూ... యెంకటసామండీ... తిరుపతండీ..." అంటూ భక్తిగా గుండోసారి తడుముకున్నాడు.

మరల కాస్త 'జండూబామ్'తీసి కాలికి మర్దిస్తూ... "మరండీ, నేనండీ, యింతకీ పుట్టకపోతే మా యమ్మ ఏంగేడ్చేదుండేదండీ నా కోసం..." అని చొక్కా చివరతో కళ్ళు తుడుచుకున్నాడు.

"ఇప్పుడు కాదులేరా..." కాస్త సౌమ్యాన్ని గొంతులో కష్టపడి తెచ్చుకుంటూ మా అత్తగారు.

(పాపం కాళ్లు మర్దిస్తున్నాడు కదాని)

"అదేనండి అప్పుడేనండీ... అంటుంటే యిప్పుడూ యేడుపొస్తది లెండి."

"మా అయ్యేమో... నేనుపుట్టకపోతే ఒగ్గేత్తానన్నాడండి..."

"నువ్వు చూసావురా?" మా అత్తగారి ప్రశ్న.

"అలయ్... నానోసారి యిన్నానంటే చాలండీ మరి, చూసినట్లే చెప్పేయగలనండి మరి."

"కొంపముంచుతావెప్పుడో"

పెద్దయితే తప్పక... 'కోర్టులో సాక్ష్యాలకి పనికివస్తాడు' మనసులోనే అనుకున్నా. ప్రక్కగదిలో పడుకుని వింటూ.

"అప్పుడండీ, మరీ ఒగ్గేత్తానన్నాడు కదండీ, మానాన్న మా యమ్మకి మా పెద్ద యేడుపొచ్చేసిందండీ... ఆ... ఆపండీ..." తెలివైన వెధవ. వెంటనే 'కరెక్ట్' చేసుకుంటు న్నాడు.

"ఆ రాత్రి, మా యమ్మ, యెంకటసామి, పటానికి దణ్ణాలెట్టేసుకుని, 'యేడ్చిన యేడుపు యేడ్వకుండా యేడ్చి' 'మొక్కిన మొక్కు మొక్కకుండా మొక్కేసిందండి.' అప్పుడండీ... మరండీ వీారునమ్మరు కానీ, పాపం... యెంకటేశుసామి (అంటూ భక్తి చెంపలేసుకుని, గుండు సవరించుకున్నాడు) మా యమ్మ కల్లోకొచ్చిండండీ..., ఒసే... "ఏడవకే రంగీ... ఆడుట్టే తాగుబోతు యెదవ, అలాగే అంటాడులే,నువ్వేడవ కూ... నీకో కొడుకుని పెడదాస్తాలే" అని ఓదార్చేడంటండీ.

"మాయమ్మ మొక్కుకుంది గదండీ, అందుకే నండీ, మా యింట్లో మా అయ్యకే, నాకూ, మాయమ్మకే కూడా యెప్పుడూ గుండేనండీ, ఎంటుకొత్తే వాండి గీయించేత్తామండి."

"ఆ...ఆ...వుండు వత్తాన్నా," సడన్‌గా అరిచాడు.

"ఎవరూ పిలవలేదుకదరా?" మా అత్తగారు.

"కాదండీ ఫోన్... ఫోనీ అండి అదీ..." పరిగెత్తుకెల్లి ఫోనెత్తి... హల్లో అంటూవత్తి తాపీగాదీర్ఘంస్తూ, ఓసారి 'స్టైల్'గా మా అత్తగారివైపు చూసి...

"మిత్తర్ సీనూని మాటాడుతున్నాను. ఎవరు మాటాడేదీ?"

"అయ్యబాబోయ్... అయ్‌గారండీ, మీరాండీ, నేనండీ, సీనూనండీ... 'మిత్తర్ సీనూని' కాదండి బాబూ సీనూని పట్టి సేనిదివని మాటాడుతున్నాను. అమ్మగారండీ,



# సీక్రెట్

"ఆ ఇద్దరాడవాళ్ళలో ఆయన భార్య ఎవరై వుంటారు?" సందేహంగా అడిగింది కోమలి.

"నాకూ ఇలానే అనుమానం వొస్తే వో ట్రిక్ ప్లే చేసి కనుక్కొన్నా" చెప్పింది యామిని.

"ఏంటా ట్రిక్కు?"

"రామ్మూర్తీ" అని గట్టిగా ఆయన్ని పిలిచా. ఆ విన్నది భార్య అయితే అప్పడాల కర్రతో బైటకొస్తుందనీ."

"ఊఁ అయితే ఎవరొచ్చారు?"

"ఇద్దరూ" చెప్పినవ్వింది యామిని.

—ఆరెల్. లావణ్య

(సికింద్రాబాద్)

యిచ్చేత్తన్నానండీ." నావైపు చెయ్యి సాచాడు.

'శ్రీ' వాళ్ళమ్మగారికి యెలావుందని 'ఫోన్' చేశారు.

'శ్రీను' మరల వెళ్లి మా అత్తగారి కాళ్ళదగ్గర కూర్చున్నాడు. వాడికి మాట్లాడకపోతే తోచదు. ఎప్పుడూ యేదో ఒకటి వాగుతూ వుండాలి. మా అత్తగారి వైపు చూసాడు.

ప్రస్తుతం ఆవిడ గాయపడిన వృద్ధ జంబుకంలా చాలా అసహాయ స్థితిలో వున్నారు. అందుకే...

"అప్పుడేమయిందిరా"ని అడిగారు.

వాడికి హుషారు వచ్చేసింది.

"ఇంకేటుండీ...నేను పుట్టేసాను కదండీ. యెంకటసామి వర పసాదమనండీ, నా పేరు "సీని వాస వెంకట వరప్రసాద సావీా అండీ" అని భక్తిగా చెప్పాడు.

"మా యమ్మ... అందుకే నన్నెప్పుడూ తిట్టదండి. భగవంతుని పేరెట్టుకున్నోల్లని తిడితే, భగవంతుని తిట్టినట్టేనంట కదండీ? అందుకనండి నన్ను... బాబూ సీనూ, సీనివాసాని పిలుసుకుంటదండి. అప్పుడప్పుడూ... 'ఒరే సీను' అనేత్తది కానండీ మళ్ళీ భయమేసి లెంపలేసుకుంటదండీ. ఎంకటసామి యెక్కడ... కాళ్ళు... అలయ్... కళ్ళండీ. కళ్ళు పోతాయేమోనని, పోగొట్టేత్తాడని భయపడండి..."

"హమ్మ సీనూ... ఎంత తెలివిగా మా అత్తగారినుండీ, ఆవిడ తిట్లనుండి రక్షించుకుంటున్నాడో!" బాప్‌రే వీడిని కానీ కాస్త చదివిస్తే... దేశాన్ని రూ మాత్రం కూడా వుంచకుండా మింగేస్తాడు. ఏమైనా ... 'సీనూ గ్రేట్ ది గ్రేట్' అని వప్పుకోవాలి. ఎందుకంటే ఆ తర్వాతెప్పుడూ ఆవిడ వాడిని తిట్టటం నేను వినలేదు కాబట్టి.

*

బోర్

